

## ప్రజల మాట ప్రగతి బాట

## సిద్దిపేట నియోజకవర్గం


చిన్నకోడూరు : రామునిపట్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి


సిద్దిపేట : 3వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు బీఆర్ఎస్ నాయకులు


సిద్దిపేట : మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సుకు మద్దతు పత్రాన్ని అందజేస్తున్న సిద్దిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ సంఘాలు


సిద్దిపేట టౌన్ : ఇంటింటి ప్రచారంలో 8 వార్డు కౌన్సిలర్ వరాల కవితాసురేశ్

# మేమంతా హరీశ్‌రావు వెంటే..

- నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ఎన్నికల ప్రచారం
- మద్దతు పత్రాలు అందజేసిన పలు కుల సంఘాలు

నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 20 : మేమంతా మంత్రి హరీశ్‌రావు వెంటే ఉన్నామని ప్రజలు ముక్తకంఠంతో ముందుకు వస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ తెలిపారు. మండలంలోని రామునిపట్ల, గోనెపల్లి గ్రామాల్లో ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్‌తో కలిసి ఆయన సోమవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట రూరల్ మండలంలోని చింతమడక, ధమ్మచెరువు, ఇర్కోడులో సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించగా, సిద్దిపేట పట్టణంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. నారాయణరావుపేట మండలం మల్యాల గ్రామానికి చెందిన బీజేపీ యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలోని ఎస్వీ రియల్ ఎస్టేట్ యూనియన్ సభ్యులు, సిద్దిపేటలో సాయి, జై హనుమాన్, శివ రియల్ ఎస్టేట్ సంఘాలు మద్దతు పలికాయి.


సిద్దిపేట రూరల్ : చింతమడకలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి


నారాయణరావుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు


నంగునూరు : పాలమాకులలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


నారాయణరావుపేటలో సభకు హాజరైన ప్రజలు


నారాయణరావుపేట : ప్రజాప్రతినిధుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు


సిద్దిపేట కమాన్ : గాడిచర్లపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ప్రారంభమైన ఇంటి నుంచి ఓటింగ్


రాజగోపాల్ పేట్‌లో ఇంటి నుంచి జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్లు

సిద్దిపేట అర్బన్, నవంబర్ 20 : 80 ఏండ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఈ సారి ఎన్నికల కమిషన్ ఇంటి నుంచి ఓటింగ్ వేసే అవకాశం కల్పించింది. అయితే డీ-12 ఫామ్ నింపిన ఓటర్లకు ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైంది. సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని నంగునూరు మండలంలోని రాజగోపాల్‌పేట, సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం నుంచి దివ్యాంగులు ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ భూటియా, ఎన్నికల అబ్జర్వర్ జయశ్రీ భోజ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువతకు ఎన్నికలకు సంబంధించిన ఏదైనా సమాచారం కోసం ఎన్నికల అబ్జర్వర్ టెన్సింగ్ భూటియా 8712667309 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వారి వెంట పోలింగ్ సిబ్బంది, పోలీసులు ఉన్నారు.

### పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్లు

### ఏర్పాట్లను పరిశీలించాలి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 20 : ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లో ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు మైక్రో అబ్జర్వర్లు ఏర్పాట్లను ముందస్తుగా పరిశీలించాలని ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎన్నికల అబ్జర్వర్లు జయశ్రీ భోజ్, మన్మోహన్ ప్రసాద్ సమక్షంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు నియమించిన రెండో బ్యాచ్ మైక్రో అబ్జార్వర్లకు జిల్లా మాస్టర్ ట్రైనింగ్ ప్రధాన అధికారి అయోధ్యరెడ్డి బృందం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియలో చూసినప్పుడు మాత్రమే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం రిపోర్ట్‌లో సంతకం చేయాలన్నారు.

# రామాయణ కావ్యం ఆదర్శం


ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న అధ్యాపకులు

సిద్దిపేట టౌన్, నవంబర్ 20 : రామాయణం కావ్యం కమనీయం.. ఆదర్శ జీవన విధానానికి, మానవీయ విలువలకు ధర్మాచరణ మార్గానికి తార్కాణంగా నిలిచిందని ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో శాంత వసంత ట్రస్టు హైదరాబాద్ వారి సౌజన్యంతో రామాయణంపై జాతీయ సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్తమాన కాలంలో జరుగుతున్న అరాచాకాలను అరికట్టాడానికి బాల్యం నుంచి విద్యార్థులు రామాయణం కావ్య పఠనంతో మానవీయ విలువలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రామాయణంలో మన సంస్కృతి, సంప్రదాయాలు ఎన్నో నేర్చుకోవచ్చని ఆచార్య సూర్యధనుంజయ అన్నారు. అనంతరం అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తెలుగు రామాయణం, సీత కల్యాణానికి సంబంధించిన అంశాలపై పరిశోధన పత్రాలు సమర్పించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, అధ్యాపకులు మహేందర్, సుదర్శనం, సుర్యనారాయణ, లావణ్య, సురేశ్, లక్ష్మణ్ చక్రవర్తి, సంపత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.